# Tanguturi Prakasam Pantulu Birth Anniversary Celebrations

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

తేది:24.08.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం భాషా భవనం సెమినారు హాలులో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా తెలుగు శాఖాధ్యక్షులు డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ... ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు గారి జీవితం విలక్షణమైందని, బాల్యదశ నుండి చరమదశ వరకు వారి జీవన సరళిని గమనిస్తే, ఆయన ఒక అపూర్వమైన వ్యక్తి అనది అందరూ అంగీరించి తీరాలని అన్నారు. జీవితానికి ఒక ఉన్నత లక్ష్యము, ఆ దిశలో పట్టుదలగా ప్రయత్నించడం, దారిలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడము, ఒక్కమాటలో చెప్పాలంటే.. యువతకు అత్యంత ఆదర్శప్రాయమైన జీవితం ప్రకాశం గారిదని అన్నారు. 1899లో రాజమహేంద్రవరం పురపాలక సంఘసభ్యుడిగా, 1901లో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నారు. తర్వాత ఇంగ్లాండు వెళ్ళి బారిష్టరు పట్టా పుచ్చుకున్నారని, సర్టిఫికేట్ ఆఫ్ ఆనర్‌ను సంపాదించినట్లు తెలిపారు. ఆంధ్రదేశంలో బారిష్టర్ పట్టాను పొందిన ఘనత టంగుటూరి ప్రకాశం పంతులుగారిదే అని అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు గారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ప్రస్తుత కోవిడ్-19 వ్యాప్తి దృష్ట్యా సామాజిక దూరాన్ని పాటిస్తూ బోధన, బోధనేతర సిబ్బంది ప్రకాశం పంతులు గారికి నివాళులర్పించారు.



